# కాపురపు తొలి దినాల్లో—

"మంజుశ్రీ"

కథానిక

ప్రకమట కమ్ముకుంటున్న సంధ్యను చూసింది సరోజ. నిద్దట్లోలాగా మసకమసకగా కనబడు తున్నది ప్రతి వస్తూవూ. యథాతథంగా జువ్వి చెట్టుమీద గుడ్లగూబ అరుస్తున్నది దాన్ని చూస్తే పుట్టెడు చిరాకు పుడుతుంది సరోజకు. పాతనమ్మ కాల మీదా, అపశకునాలమీద అంతులేని విశ్వాసం.

సరోజకు విసుగూ కోపమూ ముంచుకొచ్చాయి.

"ఛా! ఎట్లా బావను వీళ్ళకోటి. ఒక్కడూ కనపడడు. అదేమిటిరా అంటే బండివచ్చిందం టారు. ఏమి బండ్లో, ఏం పాడో. పీటికంతంటూ వుండదు. ఎప్పుడూ ఒకటే రొద కుయ్యిమంటూ.

రోజూ ఇంతమందికి ఏం ప్రయాణాలో, పాడు ప్రయాణాలు. విసుగూ, విరామంలేకుండా, వాడిన మొగాలు, అలసటతో వేగిన దేహాలు, స్టేషనురాగానే ఏదో ముంచుకపోయినట్లు దిగటాలూ ఎక్కటాలూ! అబ్బబ్బ! ఈ రైళ్ళవాళ్ళా నికోరోజు నడిస్తే బాగుండును, అంతులేదు. పాడు పొగలు కూతలు.

"ఓరే కేశవా! వెంకటరత్నం..."

"ఒక్కడూ పలకడు, ఏంపనో."

కేశవరావూ ..రావూ అని పిలిచినా పలకడేం! వీడు కేశవరావుగాడు పుట్టి శవరావు.

ఎక్కడ చస్తారో. దాన్ని అదిలించి అదిలించి ప్రాణాలు పోతున్నాయి. ఒక రోజా, ఆరరోజా ఇప్పటికి ఆరునెలల నుంచీ చూస్తున్నాను. సాయం కాలం అయిందంటే సరి! మరెక్కడా చోటు లేనట్లు, యీ చెట్టుమీదనే వాలుతుంది. అసుర సంధ్యవేళ గుడ్లగూబ అరుపులేమిటంట! వెధవపీడా కారం. అవాచ్యంకూడాను! 'గంయ్'ని అరుపులతో లేస్తుంది వెధవకంఠం విప్పుకుని.

ఓరే బాబీ నువ్వెక్కడ పుట్టావురా ప్రాణా లియ్యటానికి. అదేం చిలకనుకున్నావా, గోరు వంకను కున్నావా, గుడ్లగూబ. వెధవపాడుగుడ్లూ, అదిన్నీ. అది అరుస్తుంటే నువ్వు చప్పట్లు కొట్టడ మేమిటి. ఆడుకోవట మేమిటి. దానివైపే మూడ కూడ దసలు. ప్రాణాలు తోడేస్తున్నావు. ఇంటి కెదురుగా కూచుని పాడుముండ ప్రతి సాయంత్రం ఒకటే గోల. ఆ కేశవానికి చెప్పావు లక్షా తొంభై సార్లు. చెప్పినప్పుడల్లా—

"చూడండమ్మా రేపీపాటికి దాని రక్తం పిండి, గుడ్లు రెండూ తెచ్చి మీకు చూపించకపోతే నా పేరు కేశవం కాదు. వెధవ పక్షిముండా! ఖబడ్దార్. నా తడాఖా తెలీదు" అనేవాడు.

బోడి తడాఖా. ఆర్నెల్లనుంచీ చూస్తున్నాను. అసుర సంధ్యవేళ, ఆ వెధవపక్షి, జువ్విచెట్టుమీద కూచుని పాటలు పాడటం విడవదు. బాబిగాడు దాన్ని చూసి ఆడుకోవటం మానడు.

వాడికేం తెలుసు. ఇక్కడ్నేం కనపడ తాయి. వెధవ స్టేషను. ఒకటేగోల ముప్పొద్దులూ. ఆయన క్షణం ఇంట్లో వుండరుకదా! కొన్నాళ్ళు పగటి డ్యూటీ, కొన్నాళ్ళే అదేమిటో నమ్మా! నైట్ డ్యూటీ. మొత్తానికి ప్రాణాలు తోడేసే డ్యూటీ.

ఇట్లా అని నాకేం తెలుసు. ఇట్లా అని తెలిస్తే-ఇట్లా అని వాళ్ళకేం తెలుసు. ఏదో రైల్వే ఉద్యోగమని మురిసిపోయారు కాని. రామరామ! క్షణం ఇంటిపట్టున వుండటానికి వీలులేదు. చేసు కున్నవారికి చేసుకున్నంత మహాదేవ! ఇలా రాసి పెట్టాడు భగవంతుడు. ఇలా రైల్వేవాళ్ళు కట్టిం చిన రైల్వే షెడ్డులో ఊరిబయట పడివుండమని!

బాబీ, అక్కడినించి లే ఇంకా పోలేదూ పాడు పక్షి! ఏం ప్రదేశంరా బాబూ! దీనికితోడు ఆలీతువు పాడుముండ పిట్ట వొకటి! రెండు మూడు రోజులనుంచీ అదీ రాకపోకలు సాగించింది.

చిన్నప్పుడు అమ్మమ్మ చెప్పేది; "హేతువు లేనిదే కీడువు అరవదట"—ఏం తెస్తావురా వీడు కొండల వాడా!

"మొన్ననో, కట్టెల్లో ఎక్కడుందో, దయ్యంలా అల్లుకుంది పాడు మంచి గుమ్మడిమొక్క. అమ్మ బాబోయ్ నరాలన్నీ జివ్వునలాగేస్తున్నై. గుమ్మడిమొక్క ఇంట్లో పెరిగితే ఇంకేమన్నా వుందా! ఆ ఊళ్ళో ఆ యేడు బిందెలంత గుమ్మడికాయలు ప్లీడరుగారింట్లో కాచాయి మళ్ళీ వచ్చేయేటికి ఆయన కాస్తా పోయారు. వెధవ గుమ్మడిమొక్క! ఎంత అదృష్టం! ఏరికోరి తెస్తున్నాను. వేళ్ళతో సహా పీకి పారేయించాను గా! ఇంకా నయం పూలుపూయక ముందే సాకంట పడ్డా. యేమనుకొండలవాడా!"

ఇవన్నీ ఏమి అపశకునాలు తండ్రీ! రైళ్ళలో ఉద్యోగం రాత్రుళ్లూ తిరగటమే! అక్కడో రైలు పడిపోయింది ఇక్కడో రైలుపట్టాలు తొలగింది. ఎక్కడచూసినా ఇవే వార్తలు. రాళ్ళు గురిచూసి కొట్టడం కూడా రాదారట! మొద్దుముండ చీకటి పడ్డదాకా కదల్దు. కాస్త సైనా చూస్తే బాగుండును. పొడిచి చంపుతాయి — పీడా వదులును.

అమ్మ! బాబిగాడికి నీళ్ళు పోశాను.

ఇక నిశ్చింత.

ఆయనొచ్చేసరికి వంట కావాలి.

లేకపోతే విసుక్కుంటారు.

ఆ ఉద్యోగం అలాంటిది. ప్రతిరోజూ ఎవరితోనో ఒకరితో ఘర్షణపడుతూండాలట. వాళ్ళకేం పోయేకాలమో! టిక్కెట్లు లేకుండా ఎందుకెక్కటం! పైగ దబాయించటం దేనికి.

ఆయనకు కోపం జాస్తి.

అలానే ఇంటికొస్తారు.

వంట చేసివుండకపోయినా పదార్థాలు చెడినా చిఱ్ఱుబుఱ్ఱు లాడతారు. మళ్ళీ ఇంతలో ఎప్పటిలాగానే 'సరూ' అంటూ ఇల్లంతా తిరుగుతారు.

ఉద్యోగం అలాటిది. ఇక ఏ ఉద్యోగమూ దొరకలేదేమో!

అందరూ గూ ఉద్యోగమే మంచిదంటారు. విజయలక్ష్మి ఏమంది.

"మీ ఆయనకేమే! మహారాజులా వందా పాతికా, ఇంకా పైనా తెస్తున్నారు. బి ఏ. ప్యాసై మా ఆయన ఎన్జైయేగా. అదృష్టవంతురాలివి. రైల్వేలో ఉద్యోగమంటే ఏం సామాన్యమా! ఫ్రీ ప్యాసులు..." అంది.



"ఎండలు పేల్చేస్తున్నాయి కదూ!"

నిర్మల అంతే అన్నది.

ఇంకా చాలాచాల మంది స్నేహితురాళ్ళు, పెద్దలు, అమాటే అన్నారు.

అవన్నీ ఇప్పుడు తలచుకుంటే, 'ఏం సాబొంద ఉద్యోగమో' అనుకోవాల్సి వస్తున్నది. సుఖం లేకపోయింతర్వాత ఎందుకు!

పైన ప్రమాదం! ఆమాట అనుకుంటేనే ఒళ్ళు గగుర్పొడుస్తుంది.

వాళ్ళకేం తెలుసు. తుమ్మచెట్టునీడ దూరానికి అందంగా కన్పిస్తుంది. దగ్గరకుపోతేగాని ముళ్ళు బయటపడవు, ఎవరిబ్రతుకులు వాళ్ళకు తెలుస్తాయి.

అమ్మ! వంటైంది.

బయట వసారాలో బాబిగాణ్ణి ఒళ్ళో వేసుక కూచుంటే ఆ బండి పేరేమిటి? కొచ్, కాబోలు, దాంట్లో వస్తారు.

అమ్మయ్య! కాస్త గాలి చల్లబడుతున్నది.

గంటలు కొడుతున్నారు. అదిగో సిగ్నలిచ్చినట్లుంది. వస్తుందిలే.

ఒకాయన బస్సు ప్రయాణం చేయబోయి టిక్కెట్టు అడిగితే ఒకటి రెండు మూడు తరగతుల్లో ఏ టిక్కెట్టు కావాలని కండక్టరడిగేడు. బస్సుల్లో తరగతులేమిటని ప్రయాణీకుడు తెల్లబోతుంటే మూడవ తరగతి టిక్కెట్టిచ్చి ఎక్కమన్నాడు కండక్టరు. కొంతసేపటికి బస్సు ఆగిపోయింది. అది దైవాధీనం బస్‌సర్వీసు. ఒకటవ తరగతి ప్రయాణీకుడు సీటులోంచి దిగనేలేదు. రెండవ తరగతివారు దిగి నడిచారు. మూడవ తరగతి టిక్కెట్టుదార్లను త్రొయ్యమన్నాడు కండక్టరు. అలాగే మన రైళ్లలో ఆసౌకర్యాలలో తరగతులా అనిపిస్తోంది.—('గోదావరి'లో "సంచారి")

"ఎవరా వచ్చేది! వెంకటరత్నమా! ఏమిటా పరుగు; వగర్చుకుంటూ" భయమేస్తున్నది.

"వెంకటరత్నం." ఎందుకు పరిగెత్తుతున్నావు. ఆ! ఏమిటీ! పెద్దగా చెప్పు! కాసేపు విశ్రాంతి తీసుకో. చల్లటి మంచినీళ్లు కాచియ్యనా."

"ఏమిటిరా. బండ్లు. బండ్లేమయినయ్, బండీ."

"ఆ బండీ..."

"గూడ్సు..."

"ఏమిటి జరిగింది."

.........

"బండి పడిపోయిందా? అమ్మ బాబో. తండ్రీ! ఏం జరిగిందిరా, చెప్పు, చెప్పవేం!"

"అయ్యగారు ... అయ్యగారేమిటి? నన్ను చంపెయ్యరాదూ..."

బండ్లో వున్నారా...ఆ బండి పడిపోయింది? అయ్యో...రామా!...

ఎవరు కేశవం! నువ్వా! ఎవరో వస్తున్నారు చూడు. ఆ మంచమేమిటి కలకవేం!

"అయ్యగారా! అయ్యగారిని మోసుకొస్తున్నారా ఓరే కేశవం-కేశవం. నా బ్రతుకు నా బ్రతుకురా!"

ఏమండీ! ఇలా మారిపోయారా. పాడు రైల్వే ఉద్యోగం.

"సరోజా ఏమిటా కలవరింతలు. పాడుకలవరింతలు. పొద్దస్తమానం కలవరింతలే. నీకు వేరే పనిలేదు. సరోజా, లేలే..."

సరోజ కళ్లు తెరిచింది.

ఎట్టఎదుట కాంతారావు కన్పించాడు.

సరోజ లేచి కూచోబోయింది. వెనక్కుపడిపోయింది. కాంతారావు పక్కమీద పట్టుక కూచోబెట్టాడు:

పక్కనే బాబి నిశ్చింతగా నిద్రపోతున్నాడు.

మంచినీళ్లు తెచ్చిచ్చాడు.

నిండా చేతులు కప్పి బావురుమంది సరోజ.

"ఛాఛా! ఏమిటీగోల" అన్నాడు కాంతారావు.

"కల!"

"ఎప్పుడూ కలలే."

"పీడకల. పాడుకల."

"నన్ను భయపెడుతున్నావు."

"శేశ్రాద్ధుట, ఆ గుడ్లగూబను వెళ్ళగొట్టించండి. రోజూ వాలుతుండే, జువ్వి చెట్టుమీద. దాన్ని చంపించాలి."

"ఏం అదేం చేసింది."

"పాడుకలలెందుకొస్తాయి. దాని వల్లనే."

కాంతారావు నవ్వాడు.

"ఈ ఉద్యోగం వద్దుబాబూ, శేశ్రాద్ధనే వదిలెయ్యండి."

కాంతారావు నవ్వుకొని, ముంగురులు సవరిస్తూ "మరి బువ్వ..." అన్నాడు.

"కూలి చేసుకుందాం. ఇది పాడుద్యో..."

కాంతారావు నోరు మూశాడు.

వంగి బాబిని ముద్దెట్టుకుంది సరోజ. ఇందాక బాబీమీద కోపమొచ్చింది."

"కలలోనా?" కాంతారావు నవ్వాడు.

"మరేమంటారు?"

నామీద చెయ్యేసి పండుకో, కలలూగట్రా రావు. లేకపోతే...చెవిలో చెప్పాడు కాంతారావు.

సరోజ నవ్వింది.

కాంతారావు నవ్వాడు.

నిద్దరలో బాబీ నవ్వాడు. ★